# హ్యాపీ బర్త్ డే దయన్న

## దయాకర్ రెడ్డికి అభినందనల వెల్లువ




జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

మంగళవారం | 11 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 4






# యధేచ్ఛగా మట్టి దందా..



**-భూకంపాలకు కారణం మట్టి తవ్వకాలేనా?**
**-మైనింగ్, రెవెన్యూ అధికారులు ఎక్కడ?**

సత్తుపల్లి ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి.

సత్తుపల్లి మండలంలో పట్ట పగలే మట్టి మాఫియా బరితెగించిది. యదేచ్ఛగా రాత్రి,పగలు అనే తేడా లేకుండా నిత్యం మట్టి తోలకాలుచేపడుతున్నారు. మట్టి మాఫీయా అక్రమార్కులు సిండికేట్ గా ఏర్పడి,మట్టి తోలకాలు చేపడుతున్నారు. కొమ్మేపల్లి గ్రామం నుండి సత్తుపల్లి పట్టణంలోని వెంచర్లకు భారీగా మట్టి తోలకాలు చేపడుతున్నారు. మూడు జేసిబిలు,8 టిప్పర్లు, ట్రాక్టర్లు పెట్టి పట్ట పగలే మట్టి తోలకాలు చేపడుతున్న అధికారులు ఆ వెట్కపు మాత్రం కన్నెత్తి చూడటం , అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మట్టి మాఫీయా అక్రమార్కులను అరికట్టాల్సిన రెవిన్యూ,మైనింగ్ శాఖల అధికారులు మాత్రం ఆ వైపు కన్నెతి చూడకపోవటంతో పలు అనుమానాలకు తావిస్తుంది. అధికారుల కళ్లకు నగదు గంతలు కట్టాయా, అడ్డు పడుతున్నాయా అనేది మిస్టరీ గానే ఉంది. అయితే అక్రమ తవ్వకాలు జరుపుతున్న అక్రమార్కులు వారి దందాకు

మిగతా 2 లో..

## అర్బన్ పార్క్‌ను ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా

# తీర్చిదిద్దాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ప్రజలకు ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి, వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సందర్శించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ దగ్గర మెయిన్ రోడ్ నుంచి పార్క్ వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మెయిన్ రోడ్డు వద్ద వెలుగు మట్ల అర్బన్ పార్క్ గురించి తెలిసే విధంగా ఆర్చి ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణ పనులు రెండు వైపుల నుంచి జరగాలని, మార్చి 15 నాటికి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ గురించి తెలిసేలా సమాచార బోర్డులను సమీకృత కలెక్టరేట్ బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేయాలని, అక్కడి నుంచి వెలుగుమట్ల

మిగతా 2 లో..

## కిష్టారం గ్రామానికి శాపంగా

# మారిన సింగరేణి

### కాలుష్య కోరల్లో అంబేద్కర్ కాలనీ వాసులు రోజురోజుకి క్షీణిస్తున్న ఆరోగ్యం.



2

# అర్బన్ పార్క్ ను ఆకర్షణీయమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

(మొదటిపేజీ తరువాయి)

అర్బన్ పార్కు వచ్చేందుకు వీలుగా వాహనాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామని అన్నారు. అర్బన్ పార్కుకు ప్రత్యేకంగా బస్సు సర్వీస్ నడిపేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. హైదరాబాదులోని ప్రగతి రీసార్ట్ ను ట్రెడిషనల్ ప్లాంట్స్ తో ఆకర్షణీయంగా తయారు చేశారని, అదే రీతిలో వెలుగుమట్ల అర్బన్ పార్కును ఆకర్షణీయంగా రూపొందించేందుకు చర్యలు చేపట్టాలని , ఒకసారి ప్రగతి రీసార్ట్ కు వెళ్లి పరిశీలించి రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వీలైనంత అధికంగా బెస్ట్ వ్యూస్ కనిపించేలా సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. పర్యాటకులు ఇక్కడ ఫోటోలు తీసుకుని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వల్ల మన పార్క్ కు మంచి గుర్తింపు రావాలని అన్నారు. పార్క్ లో సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, అవసరమైన సైకిల్స్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. పార్క్ కు ప్రజలు వచ్చి వన భోజనాలు చేసే విధంగా ఏర్పాటు ఉండాలని అన్నారు. పార్క్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వ్యూ పాయింట్ దగ్గర చేపడుతున్న నిర్మాణాలు పరిశీలించి, సూచనలు చేశారు. క్యాంటీన్ పూర్తి ప్లాస్టిక్ రహితంగా వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దశల వారిగా అర్బన్ పార్క్ పూర్తి స్థాయిలో అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. వెలుగుమట్ల చుట్టూతా ఫెన్సింగ్



ఏర్పాటు పూర్తిచేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, అటవీ బీట్ అధికారులకు యూనిఫామ్, షూస్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఏఈ అనిత, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం గ్రామానికి శాపం గా

# మారిన సింగరేణి

**సత్తుపల్లి ఫిబ్రవరి10ప్రజా జ్యోతి .**

మండల పరిధిలోని కిష్టారం గ్రామం లో అంబేద్కర్ కాలనీ ఎదురుగ బొగ్గును ట్రైన్ ద్వారాతరలించడానికి సైలో బంకర్ ఏర్పాటు చేసారు. రోజుకు కనీసం రెండు గూడ్స్ రైళ్లలో ఈ సైలో బంకర్ ద్వారా బొగ్గును నింపుతారు. అయితే అసలు సమస్య ఇక్కడే మొదలయ్యింది ఒకప్పుడు పచ్చని పొలాలు,చుట్టూ పచ్చని అడవి తో ఎంతో అందంగా, ఆహ్లాదంగా ఉన్న పచ్చని ఊరు ఇప్పుడు ఆ ఆనవాళ్లు కోల్పోయింది. పచ్చని ఊరు పై అభివృద్ధి అనే పేరు నల్ల బంగారంతో మబ్బేసింది. సైలో బంకర్ అంబేద్కర్ కాలనీ జనాల్ని నిట్ట నిలువునా అంధకారం లోకి నెట్టేసి, కొంతమంది కి కాసులు పండిస్తుంది. మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ గ్రామ పర్యటన కు వచ్చినపుడు కిష్టారం గ్రామాన్ని ఎంతగానో మెచ్చుకోవడమే కాకుండా, ఇక్కడే ఉండిపోవాలని ఉంది అన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు కూడా ఈ గ్రామం లోనే చదువుకున్నారు. అదతంతా అప్పుడు,ఇప్పుడు ఆ గ్రామం లో నివసించాలి అంటే బ్రతుకు పైన ఆశలు వదులు కోవాల్సిందే. సైలో బంకర్ కారణంగా అంబేద్కర్ కాలనీ పై నల్లటి బొగ్గు పొరలు కమ్ముకున్నాయి తాగే నీటిలో, తినే తిండిలో, పీల్చే గాలిలో సైతం బంకర్ లోని నల్లని దుమ్ము కలుషితమయ్యి ప్రాణాలు తీస్తుంది. ఇటీవల గ్రామానికి చెందిన ఓ యువకుడు బంకర్ వల్ల నాకు ఊపిరితిత్తులు పాడై పోయాయి అని సోషల్ మీడియాలో వీడియో పెట్టిన కొన్ని రోజులకే ఆ యువకుడు చనిపోయాడు. ఇలా ప్రతి ఇంటిలో కూడా



అనారోగ్యానికి గురయ్యి హాస్పిటల్ పాలవుతున్నారు. ఇంత జరుగుతున్న ఏ అధికారిలో కూడా చలనం లేదు. ఇలాంటి మిషన్ లు జనసంచారానికి దూరంగా ఏర్పాటు చేయాలి కానీ, నివాసగృహాలకు కేవలం మూడు వందల అడుగుల దూరం లో ఏర్పాటు చేసారు. కలుషితమై ప్రాణాలు పోతున్నాయి అంటూ అంబేద్కర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దయచేసి మా సమస్య పరిష్కరించి, ప్రత్యామ్నాయ మార్గం చూపెట్టాలని, లేకపోతే సైలో బంకర్ ను స్తంబింపచేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి కిష్టారం గ్రామాన్ని కాపాడాలనీ వేడుకుంటున్నారు. కాలుష్యం వలన మానవ శరీరంలోని ముఖ్యమైన అవయవాలు రోజురోజుకీ చేయించిపోయి ఆయుష్ తగ్గిపోతుందని వాపోతున్నారు. సైలో బంకర్ తీసివేయాలని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఆందోళన చేసిన వారిలో అంబేద్కర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్డే దయన్న

**పాలేరు ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి**

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా ఆయన వేడుకలు జరుపుకున్నారు. కూసుమంచి మండలంలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ లు కట్ చేసి, స్వీట్లు పెట్టి దయాకర్ రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కొన్ని చోట్ల అన్నదానాలు చేయగా, మరికొన్ని చోట్ల పేదలకు పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు.

దయాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన జీళ్ళచెరువు నేతలు.

దయాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం క్యాంప్ కార్యాలయానికి వెళ్ళి దయాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన్ను ఘనంగా సన్మానించి, జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పోటో జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెండ్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, దేవాలయ కమిటీ డైరెక్టర్ బాలబోయిన శ్రీనివాస్, లింగారంతండా కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి క్యాంప్ ఆఫీస్ లో

దయాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కూసుమంచి క్యాంపు కార్యాలయంలో ఆ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది తరపున పార్టీ నాయకులు కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ హఫీజ్ యుద్దీన్, కోరవి వెంకటరత్నం, బాణోత్ శ్రీనివాస్ నాయక్, కంచర్ల జీవన్ రెడ్డి, కంచర్ల పవన్ రెడ్డి, తమ్మినేని నవీన్, పోటు లెనిన్, గుండా విజయ్ పాల్ రెడ్డి, బెల్లంకొండ వెంకన్న, గుండా భూపాల్ రెడ్డి, గుండా చిన్న బుచ్చి రెడ్డి, మొహమ్మద్ సాజిద్ పాషా (కలీం), గుండా లింగ రెడ్డి, కందుల వెంకన్న, చెన్నూ వెంకటరమణ, మొహమ్మద్ రఫీ, కంచర్ల శేఖర్ రెడ్డి, బాబు నాయక్, వడిత్య సైదా నాయక్, అంగోత్ చందర్ నాయక్, హాలవత్ సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి శివాలయంలో

తుంబూరు దయాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పురాతన కూసుమంచి శివాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, మాజీ సర్పంచ్ చెన్నా మోహన్, దేవాలయ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, బారీ శ్రీను, బారీ వీరభద్రం, అర్వపల్లి జనార్ధన్, విష్ణు, చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యదేచ్ఛగా మట్టి దందా

(మొదటిపేజీ తరువాయి)

అడ్డం రాకుండా వేర్వేరు పార్టీలలో ఉంటూ యదేచ్ఛగా నేల తల్లి గర్భాన్ని చీల్చుకు తింటున్నారని,ఇలాంటి భూ భకాసురులపై వేటు పడదా అని, వారి స్పీడ్ కు అవరోధం లేదా,మరో వైపు కొందరు మేధావులు మాట్లాడుతూ ఎన్నడూ లేని భూకంపం ఇటీవల సత్తుపల్లి ప్రాంతంలో స్వల్పంగా రావడానికి ఇటువంటి తవ్వకాలు కూడా ఒక కారణం అని అంటున్నారు. అంతేకాకుండా మట్టిలోడుతో విపరీతమైన స్పీడ్ రావటం తోటి పాదచార్యులు, వాహనదారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. వాహనాలకు మించి ఎక్కువ మట్టి రవాణా అవుతుంటే మోటార్ వెహికల్ అధికారులు చూస్తున్నారా, లేదా అనే అపోహలు కూడా వినిపిస్తున్నాయి.

## ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**

నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు యలమందల జగదీష్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులందరూ తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం తరుపున నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సభ్యులు దయాకర్ రెడ్డికి శాలువా కప్పి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో నాయి బ్రాహ్మణ నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రక్షిత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ అవగాహన సదస్సు

**పెనుబల్లి, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి):**




పెనుబల్లి మండల పరిదిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్తగుడె, కుప్పెనకుంట్ల విద్యార్థులకు రక్షిత్ ఫౌండేషన్ ఆధ్వ్యంలో ఫౌండర్ కోట జాన్ ఆధ్వర్యంలో తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై మోటివేషనల్ స్పీకర్స్ కోట కిషోర్ బాబు, పంజి జైపాల్ విద్యార్థులకు పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు, విద్య అవకాశాలు, పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అవలంభించలిసిన పద్దతులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గొప్పతనం వంటి అంశాలు పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహనరావు మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియచేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంది అని తెలిపినారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన రక్షిత్ ఫౌండేషన్ వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఫౌండర్ కోట జాన్, ఫౌండేషన్ సభ్యులు కే కే రావు, రవికుమార్, ప్రశాంత్ కుమార్, మల్లిక్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఎనిమిది మందికి రెండు రోజులు జైలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖానాపురం హవేలీ పోలీసులు చేపట్టిన డ్రంకన్ అండ్ డ్రైవ్ లో తనిఖీలో పట్టుబడిన ఎనిమిది మంది వాహనదారులకు రెండు రోజులు జైలు శిక్ష , ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు జరిమానా విధిస్తూ రెండవ అదనపు ప్రధమ శ్రేణి కోర్టు న్యాయధికారి వై. బిందుప్రియ తీర్పు వెల్లడించారని ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ తెలిపారు. ఇటీవల ఖానాపురం హవేలీ పోలీసులు నిర్వహించిన డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడ్డ వారిని కౌన్సిలింగ్ నిర్వహించి అనంతరం మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచామని తెలిపారు. ఎనిమిది మందికి రెండు రోజులు జైలు శిక్ష విధించడంతో పాటు రెండు వేల రూపాయలు జరిమానా విధించారు. జైలు శిక్ష పడిన వారిలో ఎండీ . ఇమ్రాన్ ఖాన్, వీరాబాబు, టి. నాగభాశావ, టి.శ్రీనివాస్, నరసింహ , మిధున్, రాజు, క్రిష్ణరావు వున్నారు.

# జీకే, స్పెల్ బీ, కరాటే పోటీలలో టాలెంట్ విద్యార్థుల ప్రతిభ.

సత్తుపల్లి ఫిబ్రవరి10 ప్రజా జ్యోతి.




స్థానిక పట్టణంలోని సిద్ధారం రోడ్ లో గల టాలెంట్ స్కూల్ విద్యార్థులు జీకే టాలెంట్ టెస్ట్, స్పెల్ బి, కరాటే పోటీలలో ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించి షీల్డ్, గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నట్లు టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 12వ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో స్పేరింగ్ విభాగంలో ప్రథమ స్థానాన్ని జాన్ వెస్లీ సాధించి గోల్డ్ మెడల్ అందుకోవడం జరిగిందని, అదేవిధంగా స్పేరింగ్ మరియు కట్ట విభాగాలలో ధారావత్ హర్షిత్ ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ అందుకున్నారని,జీకే టాలెంట్ టెస్ట్ లో బొల్లోజు సాత్విక్ సాయి సంపత్ ప్రథమ స్థానాన్ని, షేక్ వసీం అక్రమ్ ద్వితీయ స్థానాన్ని, చిన్నంశెట్టి లాస్యశ్రీ తృతీయ స్థానాన్ని సాధించి షీల్డ్ మరియు గోల్డ్, సిల్వర్ మెడల్స్ అందుకోవడం,స్పెల్ బి పోటీలలో కొడాలి సుస్మిత ప్రథమ స్థానం, ముప్పాల కావ్య ద్వితీయ స్థానం, కొట్టే మౌనిషా తృతీయ స్థానం, వాడపల్లి రష్మీ కన్సోలేషన్ బహుమతి సాధించి షీల్డ్ మరియు గోల్డ్ సిల్వర్ మెడల్స్ అందుకోవడం జరిగిందని అన్నారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, స్కూల్ ప్రిన్సిపల్ అరుణ, స్కూల్ ఇన్చార్జి శంకర్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో మిస్ట్ విద్యార్థుల ప్రతిభ.



సత్తుపల్లి ఫిబ్రవరి10 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రకటించిన జేఎన్టీయూ2024-2025 ఇంజనీరింగ్ ద్వితీయ, మొదటి సంవత్సర సెమిస్టర్ ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ సోమవారం తెలిపారు. ఏఐఎంఎల్ విభాగం నుండి దోమగుంట్ల దుర్గ భావన 9.20, శ్రీరాముల మహిమ జ్యోతి 9.06, ముసికి మన్యశ్రీ 8.70, సి ఎస్ సి విభాగం నుండి నీలం రవిత్రేని 9.05, ఓగిరాల శిరీష9.00, సరికొండ లోహిత 8.85, సివిల్ విభాగం నుండి దేవల ప్రేమ్ చంద్7.55, ఈ సి ఈ విభాగం నుండి బొల్లా సాయి ధృతి 9.05, మల్లెల్లి సాయి హర్షిత 8.85, సయ్యద్ కరిష్మా 8.65, అదేవిధంగా శ్రీరాముల మహిమ జ్యోతి ఏఐఎంఎల్ సబ్జెక్టులలో 10/10, ముసికి మన్యశ్రీ 10/10, నీలం రవిత్రేణి సి ఎస్ సి బ్రాంచ్ నుండి 10/10, బొల్లి సాయి ధృతి ఈసీఈ 10/10 పాయింట్లు సాధించినట్లు ఆయన తెలిపారు. ఇంతటి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్ హుస్సేన్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అభినందనలు తెలియజేశారు.

# హాసినికి అండగా వెలమ సంఘం

## 10వేలు ఆర్థిక సహాయం

సత్తుపల్లి ఫిబ్రవరి10 ప్రజా జ్యోతి.

ం ఆర్థిక సమస్యలతో తల్లిదండ్రులను కోల్పోయి ఇబ్బంది పడుతున్న శెట్టిపల్లి హాసిని కి వెలమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారికి అండగా ఉండేందుకు పద్మనాయక వెలమ సంఘం ఆమె చదువుకునే అంతవరకు తోడుగా ఉంటామని, అమ్మమ్మ తాతయ్య నా దగ్గర ఉండే చదువుకుంటున్న ఆమెకు సంఘ ఉపాధ్యక్షులు బోయినపల్లి రామారావు ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాప చదువుకు ఏ ఆటంకం రాకుండా చూసుకుంటామని వెలమ సంక్షేమ సంఘం గౌరవ సలహాదారులు కోటగిరి ఆనంద గజపతిరావు చేతుల మీదుగా అందజేశారు. వెలమ సంఘం లో ఉన్న సభ్యులు ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతుంటే సంఘం దృష్టికి తీసుకొస్తే ఖచ్చితంగా సహాయ సహకారాలు అందిస్తామని



అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర రమేష్,ప్రసాద్, రాఘవయ్య, సీతారామారావులు ఉన్నారు.

# దయాకర్ రెడ్డి మరెన్నో వేడుకలు జరుపుకోవాలి

## స్వీట్లు పంపిణీ చేసిన తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు..



తల్లాడ, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి న్యూస్):

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఖమ్మంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, రామానుజవరం మాజీ సర్పంచ్ శీలం కోటారెడ్డి, కాంగ్రెస్ పార్టీ తల్లాడ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, దుండేటి కేశవరెడ్డి హాజరై దయాకర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి కేక్ కట్ చేసి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజల సమస్యలు నిరంతరం పరిష్కరిస్తున్న ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు తల్లాడ మండల నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బుక్స్, గైడ్లు పంపిణీ చేసిన దయానంద్..

## అడపా అనిల్ ఆధ్వర్యంలో పంపిణీ..

తల్లాడ, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఆశ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ చేతుల మీదగా బుక్స్, గైడ్స్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మంచిగా చదువుకొని ఎక్కువ ఉత్తీర్ణత సాధించి నూతనకల్ గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. తమ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు యొక్క ఆశయాలను సాధించాలని ఎడ్యుకేషన్ పరంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు స్కూళ్లలో ఎన్నో సేవలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కళ్యాణి టపాసుల షాపును ప్రారంభించిన ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు..



తల్లాడ, ఫిబ్రవరి 10 ( ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలంలోని అంబేద్కర్ నగర్ సమీపంలో ప్రధాన రహదారి పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కళ్యాణి టపాసుల నూతన షాపును వైరా ఫైర్ స్టేషన్ ఆఫీసర్ అమరనేని శ్రీనివాసరావు, వేములపల్లి సాయిమణికంఠ కళ్యాణి చేతుల మీదుగా ప్రారంభించారు. వేములపల్లి నరసింహారావు, సుజాత దంపతుల ఆధ్వర్యంలో నూతన షాపులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తల్లాడ, వైరా, ఏనుకూరు మండలాల ప్రజలకు అందుబాటులో ఉన్న ఈ షాపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంబూరి మోహన్ రావు, వేమిషెట్టి నాగన్న, వేమీశెట్టి వెంకటేశ్వరావు, కృష్ణారావు, చిన్నస్వామి, వెంకటయ్య, దారా శ్రీను, గుంటుపల్లి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**ఖమ్మం, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి:**
ఖమ్మం రోటరీ నగర్ నందు గల పొంగులేటి క్యాంపు కార్యాలయం నందు క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఐఎన్టియుసి ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది పొంగులేటి ప్రధానా అనుచరుడుగా ఉంటూ నిత్యం ఆఫీసుకు వస్తున్న ప్రజలకు సేవలు అందిస్తూ వాళ్లకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నటువంటి దయాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఇలానే ఇంకా పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేయాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కుమార్ పటేల్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సైదులు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి సిద్దుల నాగేష్ నగర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ నగర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం వెంకట్ నాయుడు రాజు నగర ఉపాధ్యక్షులు సురేష్ నాయకులు రంగారెడ్డి, సంగయ్య, మెహారాజుద్దీన్, సురేష్ బాలకృష్ణ, లక్ష్మణ్,వీర గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కారేపల్లి, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి:**
రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేనల్లుడు మంత్రి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తంబురి దయాకర్ రెడ్డి జన్మ దిన వేడుకలను సోమవారం కారేపల్లి కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగ నిర్వహించారు . ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతి రావు మాట్లాడుతూ కార్యకర్తల కష్ట సుఖాల్లో పాలుపంచుకునీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన నేనున్న అంటూ అను నిత్యం అందుబాటులో ఉంటున్న గొప్ప మనసున్న దయకరన్న జన్మదిన వేడుకలు చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, సురేందర్ మనియార్. దేగల ఉపేందర్, గుగులోతు భీముడు, ఎండి యాకుబ్, శేరు (మాజిద్ పాషా) ఆదేర్ల రామారావు .బోళ్ల రమేష్ ,గణేష్, సాగర్, బింద రమేష్, సౌండ్ వెంకటేశ్వర్లు, నరేన్, పప్పుల నిర్మల, మల్లేష్, ఆరెళ్ళ రవి, చక్రం, నల్లపాటి శీను, పవన్, అచ్చు, భన్ని, తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ మార్క్ ఫెడ్ అధికారుల సమావేశం

### వ్యవసాయ శాఖ అధికారి డి పుల్లయ్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ, మార్క్ ఫెడ్ అధి కారుల సమావేశం నిర్వహించబడినది. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ –అధికారరి డి . పుల్లయ్య మాట్లాడుతూ,
ఖమ్మం జిల్లాకు యాసంగి పంటకాలంలో యూరియా అవసరం ఉన్నది. ఇప్పటి వరకు పంపిణీ చేయటం జరిగింది. 65,000 మెట్రిక్ టన్నుల 58056 ఎంఐటి యుంతియాను ప్రతి సొసైటీలో యూరియా అమ్మకాలను గమనిస్తూ, ముందుగానే యూరియాను నిల్వ చేయటం జరుగుతుంది. సెలవు దినాలలో కూడ రైతులకు ఇబ్బంది కలుగకుండా యుందయా అమ్మణలు జరపాలి. ఇ – %ూశీం% మిషన్ల దగ్గరా మాత్రమే యూరియా అమకం జరగాలి. పందిళ్ళపల్లి లేక్ పాయింట్ రీరికా ప్రారంభం కారపోవటం వల్ల ప్రస్తుతం, మిర్యాలగూడ, వరంగల్ ఔ పాయింట్లు నూడి ఖమ్మం జిల్లా ఓ మారియా సరఫరా జరుగుతుంది. ఫిబ్రవరి లో ప్లాన్ 15000 %టూ%ల మూరియా కాగా, ఇప్పటి వరకు 6900 %టూు% ఏరఫరా చేయబడినది. ఈ సమావేశంలో ఎడిఎ పి. నాగవీరాణి, ఏవో ఎస్ . పవన్ కుమా మారేఫెడ్ అధికారులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి పనులకు త్వరితగతిన పూర్తి చేయాలి

### ప్రజావాణిలో కలెక్టర్ కి తిరుమలాయపాలెం మండల బిఎస్పీ పార్టీ మండల కమిటీ వినతి

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి :**
తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామూహిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి పనులకు త్వరితగతిన చేపట్టాలని సోమవారం ప్రజావాణిలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కి తిరుమలయపాలెం మండల బిఎస్పి పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30 పడకల ఆసుపత్రి నందు సరైన వసతులు కల్పించాలని, ముఖ్యంగా కలెక్టర్ ఇంతకు ముందు విజిట్ చేసినప్పుడు కావలసిన పరికరాలు, మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించినారు కానీ ఇప్పటివరకు కూడా ఒక్క పని కూడా ప్రారంభం కాలేదు, ఇస్తానన్న పరికరాలు కూడా ఇంతవరకు ఆసుపత్రికి చేరలేదని ఖమ్మం జిల్లా కలెక్టర్ కి బిఎస్పీ పార్టీ మండల కమిటీ గుర్తు చేసి వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది కలెక్టర్ స్పందిస్తూ వెంటనే తిరుమలాయపాలెం మండల ఆరోగ్య కేంద్రానికి కావలసిన పరికరాలు వసతులు కల్పించాలని అధికారులు ఆదేశించినారు ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ బీఎస్పీ పార్టీ అధ్యక్షులు మట్టి నాగేశ్వరరావు, పాలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే, తిరుమలాయ పాలెం మండల నాయకులు మట్టే బాలరాజు, సురేష్, ఏసు తదితరులు పాల్గొన్నారు.



## మహా ధర్నాకు హైదరాబాద్ తరలిన ప్రజా సంఘాల నాయకులు



**కారేపల్లి, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో బడుగు బలహీన వర్గాలకు సరైన కేటాయింపులు జరపలేదని, కార్పొరేట్లకు అనుకూలంగా ఈ బడ్జెట్ ఉందని దేశ అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, బడ్జెట్ను ప్రజలకు అనుకూలంగా సవరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు సోమవారం సింగరేణి మండలం నుంచి సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర, అంగన్వాడి జబ్బ వెంకటలక్ష్మి, ఆశ నుంచి వై రాధ, మధ్యాహ్న భోజనం నుంచి ధైదా మంగ,కల్లేపల్లి.కోటమ్మ, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వజ్ర రామారావు,ముండ్ల ఏకాంబరం, మహిళా సంఘం కొండబోయిన ఉమావతి,కల్తి అరుణ, వ్యవసాయ కార్మిక అనుసంఘం నుంచి కొండబోయిన నాగేశ్వరరావు కరపటి అరుణ, ఎస్కే సైదులు, కొండయ్య తదితరులు వెళ్ళినారు.

## సర్వాయి పాపన్న ఆశయాలను సాధిస్తాం

### పోలగాని శ్రీనివాసరావు.



**కారేపల్లి, ఫిబ్రవరి10, ప్రజా జ్యోతి:**
సింగరేణి మండల కేంద్రము బస్టాండ్ సెంటర్లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం స్థాపించి నేడు సోమవారం నాటికి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సింగరేణి మండల గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ అధ్యక్షులు డాక్టర్ పోలగాని శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసే ఘనంగానివాళులు అర్పించి నారు. ఈ యొక్క కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు కుల పెద్ద తాళ్లూరు చంద్రయ్య, డొంకెన రవీందర్, సీమలదారి సత్యనారాయణ, పాసిని నాగేశ్వరరావు, ఆరేళ్ల రవి, గడ్డమీద రామారావు, తోడేటి రమేష్, బోర్ల వెంకన్న, గాద సుబ్బయ్య, కాస గాని రామారావు, సూరి, మెడికల్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

**కారేపల్లి, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి:**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన హైదరాబాద్ ఓంకార్ భవనంలో సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సోమవారం సింగరేణి మండల కేంద్రంలో సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ నేత భూక్యా శివనాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి అమలు చేయలేదు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తూ అనేక మంది విప్లవకారుల మీద ప్రజా ఉద్యమ నాయకుల మీద అక్రమ కేసులు జైలునిర్బంధాలను అమలు చేస్తూ మరో ఎమర్జెన్సీని విధించే విధంగా కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో CPIML న్యూడెమోక్రసీ నాయకులు జర్పల రాంసింగ్, అజ్మీరా అశోక్, అజ్మీరా సక్రం, గుగులోత్ హనుమా తదితరులు పాల్గొన్నారు.

